ఇండియన్ పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్ డిపార్టుమెంటు

విక్టరీస్టాంపు పోటీ

పోస్టు అండ్ టెలిగ్రాఫుల డైరెక్టర్ జనరలుగారు ఒక పోటీని ప్రకటించుచున్నారు. ఒక యిండియన్ "విక్టరీ" పోస్టే? స్టాంపును డిజైను తయారుచేయవలెను. ఈ పోటీయందు ఇండియాలో నివాసమేర్పరచుకొన్న లేదా పనిచేయుచున్న బ్రిటిష్‌పౌరులు, స్వదేశ సంస్థానములప్రజలు, ఇండియాలో నివసించుచున్న విదేశీయులు పాల్గొనవచ్చును.

తరలేయములకు బట్టి, శ్రేష్ఠమగుచు మూడు డిజైనులకు రు 1,000/- లు, రు 500/-లు రు 300/-ల బహుమతులు లివ్వబడును.

2. పోటీమరతుల కాపీయున్ను, ఎంట్రీ ఫారము, పోస్టేజి స్టాంపులైనకు తగ్గించి నప్పుడు, రిప్రొడక్షను లృష్టికరముగా వచ్చునట్లు, ఒరిజినల్ డ్రాయింగులో రెండంతలు పెద్ద ఆకారము వుండవలెనో, రెండులు ఎంతసన్నగా వుండవలెనో చుక్కలు, స్థూలము రెండింతల వుండవలెనో తెలియుటకుగాను మార్జిన్ చక్కగనుగా పోస్టేజిస్టాంపు డిజైనుయొక్క ఒక ఫోటోగ్రాఫు ఇచ్చుకాపీనున్ను, న్యూఢిల్లీ, పోస్టు అండ్ టెలిగ్రాఫ్స్, డైరెక్టర్ జనరల్‌గారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. దరఖాస్తు ఒక కవరులోపెట్టి, దానిమీద "విక్టరీస్టాంపు కాంపిటిషన్" అని వ్రాసి యిండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారా అయిదు రూపాయలలో పంపుకొనవలెను. ఏ సందర్భములోను యీసొమ్ము వాపసు చేయబడదు.

3. పోస్టు అండ్ టెలిగ్రాఫ్సు డైరెక్టర్ జనరల్‌గారు దస్తులయిచేసిన స్టాంపర్లు యెంట్రీ ఫారములతో జతపరిచి పంపు డిజైనులు విచారింపబడవు.

4. డిజైనులు పంపుటకు కడపటి తేది 1945 సం॥ సెప్టెంబరు 29 తేది.

కోళ్లరోగ నివారిణి

కోళ్లకురుకు, రోగములకు దివ్యమైన మందు. మరియు, కోళ్లకురుకులు పనుస్తరోగములకు కురుచున్నవి. 250 మాత్రలుగల సీసాలు రు 1/4 మేకింగు, పోస్టేజి వేరు. వలయువారు వెంటనే వ్రాయుడు: కోళ్ల బొజరాలు, అడూరు, బ్లాక్‌బర్న్.

టాల్వార్ 'T' కస్తూరి

మాత్రమే వాడండి. ఇతరకాలేవు వాడకండు. 3 సైజులలో సీలు వేసిన డబ్బీలలో మంచి కస్తూరి కొరకును. పరిమళభరితము, దైవాంగవర్ధనమైనదానినే పర్చిత్ర చేయబడినది. ఆయుర్వేదవయూనాని కమిటీ ప్రెసిడెంటు దీనిని వాడి, బజారులలో దొరికే యితర రకములు కస్తూరికంటె 'T' బ్రాండు కస్తూరి నాణ్యమైనదని వక్కాణించియున్నాడు.

K. L. TALWAR & Bros,
Ludhiana.

విరేచన బద్ధకం

ఉపేక్షచేయవద్దు
అట్లాచేస్తే

1. ఆలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్మ
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమౌటము
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీకు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అని తీపిగానుండు చాకోలేట్ నిలేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3.

సల్ఫర్

టాయిలెట్ సబ్బు

బాషదీర్ఘులైన ఊ టాయిలెట్ సబ్బును ప్రతిరోజు ఉదయాన్నే ముఖంగా ఎండాకాలంలో వాడుచుంటే ఒంటిమీద చెడుబొరుకులు, కురుపులు, తదితర చర్మవ్యాధులు మటుమాయమగును.

BENGAL CHEMICAL
Calcutta : : Bombay
ఏజంట్లు: ఎస్. వేలాయిగౌండర్ అండ్ కో,
41 బంబరు వీధి, మదరాసు.

కథ

నన్ను ఆశీర్వదించు

శ్రీ కె. సాంబశివరావు

శుక్రవారం. ఆ పల్లెటూరి ప్రజలంతా బిరిబిరమన్న మద్రాసెట్టును చుట్టుకొన్నారు. పిల్లలూ, పట్లూ, స్త్రీలూ, పెద్దలూ వీడంతనుగమ్మయినా ఆ మద్రాసెట్టు కింద కూర్చున్న సాధువు.

కాషాయి గుడ్డలు, పన్నని శరీరం, నల్లనిజుట్టు, వర్చస్సున్న ఆ సాధువు వీరి బహుమతులను స్వీకరిస్తున్నాడు. వీరిని ఆశీర్వదిస్తున్నాడు. చీకటి పడుతూంది. సాధువూ, ఆ సెట్టునూ విడిచి, జనం వాళ్ల వాళ్ల ఇళ్లకు- ఇళ్లల్లోని బాధలకూ వెళిపోతున్నారు.

బాగా చీకటి పడింది. కూచున్న సాధువు లేచి, పచార్లు చేస్తున్నాడు. తన గడిచిపోయిన జీవితాన్ని వెనక్కు తిరిగి చూస్తున్నాడు. పదిసంవత్సరాలకు పూర్వం ఆ కనిపించే పల్లెటూరి వాడుతేను. తనకు అప్పుడు పదిహేనేళ్లుదాటాయి. వేడివేడి రక్తం నరాలను తెంచుకొని ప్రవహించే రోజులు.

పక్క ఇంటిపిల్ల సీత. సీతా తనూ ఆడుకుంటూ ఉండే వాళ్లు. బాల్యం వేగంగా పరిగెత్తింది. యౌవనంగా పరిణమించింది. తనను పెళ్లిచేసుకోమని సీతను అడిగాడు. సీత చదవ నంది.

విధి చూసుకోదు. కష్టాలూ బాధలూ లేకుండా జీవిస్తున్న ప్రాణిని చూచి సహించలేదు విధి.

రాము తనన్నే హితుడు. సీతను ప్రేమించాడు. సీతకు సీతతండ్రి పెళ్లిచెయ్యాలని తలపెట్టాడు. సీతనే వరనిర్ణయం చేసుకోమన్నాడు. తనను చేసుకుంటుందా?, రామును చేసుకుంటుందా? ఒక నిర్ణయానికి రాలేకపోయింది సీత.

రామూ తనూ జీవితపరీక్ష ఫలితానికి ఎదురుచూస్తున్నారు. నిర్ణయం తేలింది. సీత తనదికాదు. తన ఆశ, ఆశయం కూలిపోయింది. ప్రేయసి మోసగించింది. జీవితం దుర్భరమైంది. ఆత్మహత్య చేసుకుందామని బుద్ధిపుట్టింది. ధైర్యం చాలలేదు. జీవించేదు కంటకన్నా ధైర్యం చాలలేదు.

ఆ ఊరువిడిచి వెళ్లిపోయాడు. సీతను తనింకా ప్రేమిస్తున్నాడు. ఇన్నిసంవత్సరాలుగా తన జీవితాన్ని సీతకు అంకితం చేశాడు. తన జీవితాన్ని ఎడారిగాచేసినా, తన ప్రేయసి సీతసౌఖ్యం కోసం తన ఇష్టదైవతాన్ని ప్రార్థించాడు. ప్రార్థిస్తున్నాడు.

తాను విశ్వప్రజేశాలు తిరిగాడు. అందరూ స్వామీజీ అంటారు. అనని అని ఊరుకున్నాడు. తన జీవిత రహస్యాన్ని ఏ మాత్రం బైటపడనీలేదు. మళ్లీ తనఊరికి చేరుకున్నాడు. సుఖం పొంగి పొర్లింది. కన్నీళ్లను ఆపుకోలేకపోయాడు. తనఊరు, తనఇల్లు, తన ప్రజలు, తనదేశం, తనభాగ్యం యిచన్నీ. ఊరు తనది. తన జీవితాన్ని ఇంచేసిన సీతను తలుచుకున్నాడు. ఆ నిశీథంతో 'సీతా!' అని ఒక్క అరుపు అరిచాడు తనలోనే తాను.

'గోపాల్!'

స్త్రీకంఠం. అదరిపోయాడు, వెనక్కి తిరిగాడు. కనకాంబరం రంగు చీర. ఎవరో, పక్కనిమిదేళ్లుంటాయి. అదమాన సౌందర్యవతి, చంద్రకాంతిలో ఆమె చేతిగాజులు, ఆమెకళ్లు మెరుస్తున్నాయి. ఆమె అతని దగ్గరగా వచ్చింది. నున్నితంగా 'గోపాల్!' అంది. సరూ. సీత చెల్లెలు.

"దా. నేనింకా జ్ఞాపకం ఉన్నానా? ఆశ్చర్యం. పదిసంవత్సరాలు గడిచినా, నేనింకా నీమనస్సులోంచి చెరిగిపోలేదా? నీవు అక్కయ్య. సీత బాగుందా? పిల్లలూ? ఇక్కడే ఉందా? అంటూ ఆనిర్భాగ్యశ్రీయుడు ఎన్నో రకాల ప్రశ్నించాడు. తన ప్రేయసి చెల్లెల్ని. సీత లేదుట. మద్రాసులో రాముతో కాపురంచేసేస్తోందిట. రాముకూ సీతకూ పడటం లేదుట. పోట్లాటలుట. విన్నాడు. విక్షిప్తంగా నవ్వాడు. "అనుకున్నాను సరూ, అనుకున్నాను. అంతా అవుతుందనుకున్నాను. " అన్నాడు. ఏవేవో మాట్లాడుకున్నారు.

"చాలా సేపయింది; నే వెళ్తా" అంటూ లేచింది సరూ.

"రేపు రా తప్పకుండా" అన్నాడు గోపాల్.

"తప్పకుండా"

కొన్ని రోజులు గడిచాయి. ప్రతి రోజూ సరూవస్తుంది. కెన్నెట్లో కూర్చుని గోపాల్, సరూ గంటలకు గంటలు మాట్లాడుకుంటారు. సరూ వెళ్లకుండింది. గోపాల్ ఆలోచిస్తూ పడుకుంటాడు.

సృష్టియందు లో మొక్క దో బాగా ఉన్న కామం, ప్రేమ, రసికత్వం పైకి కజృంభించి ఆరన్ని జయిస్తున్నవి. వాటిని ప్రోత్సహించింది సరూ, ఆమె సౌందర్యం.

తాను పదిసంవత్సరాలనుంచీ ప్రేమిస్తున్నదీ జీవితం గడిపింది సీతకొరకుకాదనీ, ఇంతా సీతను ప్రేమిస్తున్నానుకోవడం భ్రమ అనీ, కల అనీ అనుకున్నాడు. గోపాల్. తాను ప్రేమిస్తున్నది. సరూవని తేల్చుకున్నాడు.

చీకటిపడింది, సరూవచ్చింది. సరూ కళ్లు చీకటిని చీలుస్తున్నాయి. సరూ గోపాల్‌నూట్లాడుకున్నారు. గోపాల్ చేయి సరూ పకుంచట్టూ వల్లించి- సరూ గోపాల్‌కి దగ్గరదగ్గరగా జరిగింది- సరూ కన్యార్వం ఆ రాత్రితో పోయింది.

సూర్యుడు ఉదయిస్తున్నాడు- నేను వెళ్లావంది సరూ-నేనూ నీ యింటికి వస్తానన్నాడు గోపాల్.

"ఎప్పుడు?" గోపాల్.

"బుధవారం రెప్పు, మరెప్పుడన్నా" అంటిసరూ.

"బుధవారం ఏం పాపంచేసింది?"

"వద్దు బుధవారం రావద్దు" అంటూ ఇంటికి వెళ్లింది సరూ.

రెండు రోజులు గడిచాయి. సరూ రాలేదు. బుధవారం. సాయంత్రం గోపాల్ ఉండలేకపోయాడు. సరూను చూడాలి. వెళ్లాలి. బుధవారం రావద్దు అని చెప్పింది జ్ఞాపకంవచ్చింది.

ఎందుకు వెళ్లగూడదు? వెళ్తే? అన్నీ ప్రశ్నలే. జీవిత మేవెద్దప్రశ్న.

ఒక చీకటిలో వాచిన లేత సాయంత్రి తీరాను గోపాల్. కత్తి అద్దం మొదలయినవి తీశాడు. పదినిముషాలకు స్వామిజీ గోపాల్‌గా మారిపోయాడు. కాషాయ పట్టాలూలేవు, జుట్టూ, గడ్డమూ లేదు. టోపీ, బూట్లు. చీకటిపడుకుంది. సరూ ఇల్లు చేరాడు బాగా చీకటిపడింది. నుమ్మగుండు దరిఆగాడు. లోపల్నించినవ్వులూతుళ్లులూ సాటలూ అనీవినబడ్డాయి. మేళాలువాయిస్తున్నారు. ఈ హడావిడి 'అంతా ఏమిటని ఆక్కడున్న మనిషిని అడిగాడు. విన్నాడు. విదుర్పడ్డట్టయింది. సరూకువివాహం. కర్ణాలూ నీళ్లు తిరిగాయి. నిలువలేకపోయాడు. మద్రాసెట్టుదగ్గరికి చేరాడు.

ఆప్రశ్నలో లేకపోయాడు, 'సీతా!' అని అన్నాడు.

"ఆ!"

చీకటిలోంచి ప్రవేశించింది సీత. గోపాల్‌కు నోట మాటరాలేదు.

ఇవాళే సరూ పెళ్లి. నాకు తెలిసింది గోపాల్.... నా కోసం నీవుపడుతూన్న బాధ. కాల్చుకుతినే నిస్పృహతో నీవు గడుపుతూన్న జీవితం నాకు తెలుసు. నీవు యినంత త్వరగావచ్చావు. ఇంకా...ఇంకా నీవు నన్ను ప్రేమిస్తుంటే - నీలో నన్ను తీసికెళ్లు. నా దేహం, నా హృదయం, నా సర్వం నీది, అంటి సీత బాధగా.

తాను సీతను ప్రేమించటంలేదు. సరూను ప్రేమిస్తున్నాడు. గోపాల్ పెదవు బిరిచాడు.

"ఒకప్పుడు నిన్నే ప్రేమించాను సీతా! క్షణం ఆగాడు. "కానీ, కానీ, ప్రేమ ఒక మెరుపు. ఒకేదోట రెండుసార్లు కెలకరు అది సీతా!" అన్నాడు బరువుగా. సీత కూట్లాడలేకపోయింది. బరువుగా "క్షమించు" అంది. చీకట్లో అదృశ్యమైపోయింది

సూర్యుడు ఉదయించాడు. గురువారం గోపాల్ ఆఫీసరువదిలిపెట్టి జల్లో ప్రయత్నములో ఉన్నాడు. అన్నీ సర్దుకున్నాడు. ఒకపాత ఫొటో పుదూచి కళ్లద్దాలు పెట్టుకున్నాడు.

"గోపాల్ వెళ్లిపోతున్నావా?" మెగగొంతుక. దుఃఖంలో ఉన్నా ఎందుకు హఠాత్తుగా పడిఉండవేరు? గోపాల్ జవకట్టు తిరిగిచూచాడు. రాము. సీతభర్త రాము.

విరోధులుగా చీలిపోయిన ఒకప్పటి స్నేహితుడు, రాము.

'ఔను' అన్నాడు గోపాల్ కఠినంగా. "వెళ్లిపోతున్నాను, ఏం, సీతను తీసికెళ్లమన్నావా?" రాముని అడిగాడు.

"అవసరం. ఇలా వచ్చావెందుకు?

"నీ ఆశీర్వాదానికి."

నా ఆశీర్వాదమా? ఎందుకు?

నేను మళ్లీ పెళ్లిచేసుకున్నా.

"... ... ..."

"సీతతో సుఖపడలేదు. సీతను సుఖపెట్టనూలేదు. సుఖంకోరి సీత వెళ్లెల్ని సరూను మళ్లీ పెళ్లిచేసుకున్నాను. గోపాల్! నాకు ఇక్కడైనా సుఖం దక్కాలని మనసారా నన్ను ఆశీర్వదించు!"

(ఓ హెన్రీ చదివి)

సినిమా పుటి

'చర్చిల్ జీవితం'

వార్నర్ బ్రదర్స్ ఫిలిం కంపెనీవారు చర్చిల్ జీవితగాథను ఫిలిం తీయడానికి సన్నాహాలు చేస్తున్నారు. హాలివుడ్‌లోని ఫిలిం కళాకారులు చర్చిల్ జీవితాని ఫిలిముకు అనుగుణంగా తయారు చేస్తున్నారు. ఈ పేపులోగానే కొగితంమీన పనిఅంతా పూర్తవుతుందని తెలుస్తున్నది.

కథ సర్గిగా తీయబడుతున్నదీ లేదిదీ చూస్తూండేయటకు చర్చిల్ హాలివుడ్ వెళ్తాడని అనుకొంటున్నారు.

అసలు చర్చిల్ గాథను ఫిలింతీయాలన్న ప్రయత్నం 1940 లోనే ప్రారంభమైంది. యుద్ధంవల్ల, గబెడుమంది జనంతో తీయవలసిన బోయెలో యుద్ధానాటి దృశ్యాలు అప్పట్లో తీయడం వీలవనిపించింది. అందుచేత ఆప్రయత్నం అప్పట్లో ఆగిపోయింది.

సినిమా యజమానులకూ విద్యార్థులకూ పోట్లాట

ఆగ్రాలోని 'తాజ్' టాకీస్ యజమానులకూ, ఆగ్రాకాలేజి విద్యార్థులకూ ఆగస్టు 1-వ తేదీన ఒక చిన్న యుద్ధం జరిగింది.

జులై 31-వ ఆగ్రా కాలేజి విద్యార్థులు కొందరు సినిమాకు వచ్చారట. టిక్కెట్లు కొనుక్కొని ఎక్కువధరకు టిక్కెట్లు కొనుక్కొని ఎక్కువధరకు టిక్కెట్లు బోటులో కూర్చున్నారట. దాని మీదట కొంతఘర్షణ జరిగినిసినిమాహాలువారు విద్యార్థులను కొట్టారట. దరిమిలాను ఈ విషయం పోలీసువారికి తెలియడం, వారు సినిమాహాలువారిచేత విద్యార్థులకు క్షమాపణ చెప్పించడం జరిగింది.

మరుసటిరోజు రాత్రి ఆకాలేజీవారు 200 మంది విద్యార్థులు సినిమాహాలుపరాయి హాలువారితో పోట్లాట పెట్టుకొన్నారు. సోడాబుడ్డీలూ, కర్రిలూ, బెంచీలూ ఎగిరాయి. ఫిలిము ప్రదర్శనకి విఘాతం కలుగజేశారు. తర్వాత నటి కొత్వాలీ, మాజిస్ట్రేటూ, కాలేజ్ ప్రిన్సిపాలూ హాలు దగ్గరికి వచ్చి శాంతి కలిగించారు. పోలీసువారు లాఠీచార్జీలు.

శ్రీమతి శాంతా సుబ్రహ్మణ్యం భరతనాట్య ప్రదర్శనం

శ్రీమతి శాంతా సుబ్రహ్మణ్యం ఈమధ్య గోళకోండలో భరతనాట్య ప్రదర్శనం ఇచ్చింది. తేనె గాత్రసౌరభం, అంగిక విలాసం ఉన్నాయి ఈమెకు.

నగరంలో సినిమాలు

'శ్రీకృష్ణార్జున యుద్ధం'

పృథ్వీరాజ్, సాహూ మోడక్, త్రిలోక్ కపూర్, శశిధవాన్, రతన్ బాయి, మేనకాదేవి ప్రభృతులు నటించిన మురారి పిక్చర్స్ వారి 'శ్రీకృష్ణార్జున యుద్ధం' అనే ఫిలిము నిన్నటి నుంచి సెంట్రల్ టాకీస్‌లో ప్రదర్శితమౌతున్నది. తెలుగు నాట 'గోపాలగోపాలం' అనే పేరుతో ఫెలామణీలో ఉన్న గాథే ఈ ఫిలిము ఇతి వృత్తం. అయితే తెలుగు వారి గోపాల గోపాల్ యాగ్యానం లో నయుడు ఆకాశమార్గాన పోకూ యాదాలాపంగా వేసిన ఉమ్మి మార్యనికి తర్పణమిస్తున్న కృష్ణుని చేరుల్లోనే పడినట్లు ఉంటే, ఈ హిందీ ఫిలిములలో-ఆటుమ్మి గాలవుపనే మని అంజలిలో పడినట్లూ, అతడు తన చేతపు రాతైన కృష్ణునిపద్దకు పోయి, తన పట్ల అపరాధంచేసిన ద్రోణాని క్షమించవలసిందని కోరినట్లూ ఉన్నది. ఇంతే తేడా.

ఈ ఫిలిము నిర్మాత, దర్శకుడూ, సంభాషణల రచయితా, కథను ఫిలిము తీయడాని కనుగుణంగా మార్చుకొన్న వారూ అయిన మామాసిన్హా మిగతా అన్ని విషయాలకూ ప్రశంసార్హంగానే నిర్వహించారుగానీ కథను ఫిలిము తీయడానికి అనుగుణంగా మార్చుకోవడంలో మాత్రం లోటు చూపించాడు.

పోతే, ఫిలిములో సంభాషణలు, సంగీతం, అర్జున, కృష్ణ, సుభద్ర, చిత్రసేన భూమికలు పోషించినవారి నటనా, నెట్టియలూ బాగాఉన్నాయి. ముఖ్యంగా భారతదేశ భవ్యత్వాన్ని కీర్తించే సుయంలో చూపిన దృశ్యాలు రమణీయంగా ఉన్నాయి.

'ఉమాంగ్'

ప్రభా పిక్చర్స్‌వారి హిందీ ఫిలిము 'ఉమాంగ్' సున్నితిమహల్ ప్లాట్‌లో ప్రదర్శిత మౌతున్నది. మోతీలాల్, చంద్రప్రభా ప్రధాన పాత్రలు పోషించారు. డైరెక్టరు కె. ఎం. ముంజాల్.

ఒక పల్లెటూరిపిల్ల జల్లో రవితోపాటు కొన్నవారిని క్షమించి, చెడ్డవాళ్లు చెడ్డపనులొల్లన్నిటినీ ఆగగమంటి ఆత్మశుద్ధి చేసుకోవడం ఈ ఫిలింలోని సారాంశం.

పాటల్ — "మజూర్ బనా"
గాయని } — "అన్నపూర్ణ"
గ్రూప్ }
పాటగన్ — "శ్రీవల్లి"
ప్రభాత్ — "బ్రహ్మరాణి"
బ్రాడ్వే — "హరిదాస్"
సినిమా సెంట్రల్ — "స్టంక్ కింగ్"
సెలెక్టు — "సవాల్"
పరధ్వని — "జనుల ప్రతాపన్"

ఇంగ్లీష్ ఫిలిములు

Casino—'Barbary Coast Gent' (Wallace Beery)

Minerva — 'Black Swan' (Tyrone Power, Maureen O' Hara)

New Elphinstone '2000Women' (Phyllis Calvert, Flora Robson)

New Globe —'Hangover Square' (Linda Darnell, Laird Cregar)

Roxy —'Atlantic City' (Constance Moore, Brad Taylor)

'రేణుకా' వారి 'త్యాగయ్య 'నాదబ్రహ్మం' అనుపూర్వికం

మీరుపూ అభిప్రాయం ప్రకారం ఓంకారం నుంచి 'ఓం' కారం జనించింది. అదే ప్రణవ నాదం. దానినిబట్టే మనస్సును నిలిపితేదివ్యత్వం వస్తుందని ఉపనిషద్వాక్యం.

నాదంలో నుంచి కృతి, కృతిలోనుంచి స్వరం, స్వరంలో నుంచి రాగం, రాగం నుంచి గీతం వచ్చాయి. గీతం ఆధారంగానే వాద్యం వచ్చినది. నృత్యానికి గీతం, వాద్యం రెండూ అవసరమే.

శిష్టుల సంతోషానికి జనిలం ఓంకారనాదం. ఓంకారనాదం ఏకీభవంగా జనించిందంటే లేదా కారనాదం తాను ప్రస్తుతం తీస్తున్న త్యాగయ్య ఫిలింలో చూపబోతున్నారు. ఓంకారనాద జననానికి కారకులైన శిష్టుల సంయోగ ఘట్టాన్ని వేదాంతం రాఘవయ్య, నోరూరించే అభినయం పట్టిచూపుటంలో అద్భుతప్రతిభను ప్రదర్శించారు. ఈ ఫిలిం త్యాగరలోనే తయారుకానున్నది.

నృత్య ప్రదర్శనం

వెన్నపట్నంలోని నృత్యభారతి స్థాపకుడు, కథాకళి, మణిపురి, భారతనాట్యాలలో ప్రవీణుడు శ్రీ శ్రీనివాసుల కర్ణి చేత బృందంలో ఈమధ్య ఒక ప్రదర్శనం ఇచ్చారు.

భోగాలు చవిచేతాన్ని ప్రారంభించి ఎనుగైన ఒకుదుడుకు ఫలితంగా భగవద్భక్తుడై యుగళేశ్వరుని పై 16 వేల స్తోత్రగీతాలు రచించి, తమిళనాడులో మహాభక్తుడుగా నిలవబడుతున్న అరుణగిరి జీవిత గాథా ప్రధానం ఇందులో ప్రధానాంశం.

ఈ భక్తుని జీవిత గాథను నృత్య ప్రదర్శనానికి అనువుగా మార్చుకొనడంలో శ్రీ కుంచిక్కి గారాలా చేర్చుకుపోయారు. పలుసీనులూ, జంత్రగాత్రాలూ రసికట్లుగా కూర్చుకొని విశిష్ట ఘట్టాలను చక్కగా ప్రదర్శించి శ్రీ కుంచికి ఉత్తీర్ణులయ్యారు.

ఈ అంశానికి తోడుగా ఇంకా కొన్ని అంశాలు ప్రదర్శించారు. వాటిలో వి. పా. మహాలక్ష్మి చేసిన కాంబోజి డాన్సు చూడ్కి-నవరసభరిత. కాంబోజీలూ, శివతాండవం కూడా బాగానే ఉన్నాయి.

ఇక చివరకు ఓంకారనాదానికి కర్ణి చేత వాద్యాన్ని, వైణికాన్ని, పఠనంత్ర ఫిలితాన్ని, స్వాతంత్ర్య సమరంలో అమరులు పోయిన శిష్టుల నాళలనూ నృత్యఘట్టాలుగా ప్రదర్శించి ఆ పవిత్రత్వంలో మమమవుతున్న భారత ప్రజానీకానికి జ్ఞప్తిప్రకాశం చేసి, వారిని కర్తవ్యోన్ముఖులను చేయడానికి ప్రయత్నించడం ద్వారా కళ విశ్వాలకు చెప్పదలచి ఉంది.

అడవి బాపిరాజు గారి గ్రంథాలు

గుమస్తా (సాంఘిక నవల)	...	...	రు 4/-
అంజలి (కథల సంపుటి)	...	...	రు. 1.8/-
రాగమాలిక (కథల సంపుటి)	...	...	రు. 1.8/-

కళాపీఠ ప్రచురణలు, 21/285 రామమందిరం పిఠ, ఆదంపేట, కేటు, కేజనాలు.

శ్రీ అడవి బాపిరాజు, మీజాన్,
ఎ. సి. గార్డ్సు, హైదరాబాద్ - దక్కన్.

చలనచిత్రపు ప్రదర్శనములో నూతనాధ్యాయము వచ్చుచున్నది!
రాజకమల్సు సాంఘిక చిత్రము

వర్షాత్ పే ఆప్నా డేరా

మారుపు లౌన్నత్యరచనలను ప్రత్యేకముగా ప్రదర్శించిన చిత్రరాజము.

తారాగణము: వసమాన, ఉల్లాస్, శాంతారిక్, బేబి సలిని.
ప్రొడక్షన్ డైరెక్టర్ } వి. శాంతారాం.

మద్రాసు స్టార్‌లో త్వరలో విడుదల.

ఆశీర్వాదగోపాలం ఆనందించే చిత్రము

3-8-45 శుక్రవారమునుండి 3-వ వారము

సెలెక్టు, మద్రాసు.

శని, ఆదివారాలు రోజూ 3 ఆటలు.

ఇతరరోజుల్లో 2 ఆటలు: సాయంత్రం 6-15, రాత్రి 9-30 గంటలకు.

ముంతాజ్ శాంతి, ఉల్లాస్ నటించిన

గీతాంజలి సంగీతమయ చిత్రము

సవాల్

(The Great Question)

మీరు సకుటుంబ బంధుమిత్రముగా వచ్చి చూచి ఆనందించుడు.

రాబోయే చిత్రము:
దుర్గా ఖోటే. చంద్రమోహన్, నటించిన పన్నడై.

4-8-45 నుండి

వెల్లింగ్టన్ (మద్రాసు)

"శ్రీకృష్ణుని చెయ్యులు దుర్గాహ్యములు, దుర్జ్ఞేయములు."

కృష్ణార్జున యుద్ధము

(హిందీ)

లో అతని లీలలను చూడుడు.

శ్రీ కృష్ణ ఉవాచ:—

"నా గీతా బోధములు విస్మరింపబడినవి. అర్జునుడు నా సత్యమును విసర్జించినాడు. నా భవిష్యత్తు కళ్లకు కట్టినట్లు తెలుస్తునే వున్నది. నా వేణు మాత్రమే ప్రపంచంలో చిరస్థాయిగా వుంటుంది. నామాట ప్రజలు విస్మరిస్తారు."

పృథ్వీరాజ్ - అర్జున్ శోభనసమర్థ - సుభద్ర
సాహూమోడక్ - కృష్ణ.

ఈ త్రయముఖాభి చిత్రమునకు వన్నె తెచ్చినారు.

రోజూ సా॥ 6-30, రా॥ 9-30 గంటలకు.

శని, ఆదివారాలు మ॥ 3-30 గంటలకు మ్యాటినీలు.

నా. 1-14-0 మ 2-6-0 టిక్కెట్లు మంచుగా రిజర్వేషనులకు.

మా:—టెలిఫోన్ ద్వారా రిజర్వేషను చేయబడును.

(మేజంగోపాల్ రిలీజు)

3-8-45 శుక్రవారంనుండి
3-వ వారము

సాగర్ - మదరాసు

శని, ఆదివారాలు రోజు 3 ఆటలు.

ఇతర రోజుల్లో 2 ఆటలు.

సాయంత్రం 6-15, రాత్రి 9-30 గంటలకు

కుర్లీడ్, చంద్రమోహన్,
కజ్జాన్ నటించిన

రంజిత్ వారి చారిత్రక చిత్రము

ముంతాజ్ - మహల్

మొగల్ రాజకాలమునాటి విషయము లను జ్ఞప్తికివచ్చు మహోజ్వల చిత్రరాజము.

తెన్నగా చూడవలసిన చిత్రము.